అను దినం - జనం వాయిస్

https://www.viswasenavoice.com

# విశ్వసేన వాయిస్

VISWASENA VOICE TELUGU DAILY

హైదరాబాద్ సంచిక: 02 సంపుటి: 104 తేదీ: సోమవారం 01 - 12 - 2025 ఎడిటర్: ఎం రవీందర్ పేజీలు: 06 వేల: 04

**విశ్వసేన వాయిస్, దిన పత్రిక**

లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల , నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నెంబర్: 9440701703

## నవంబర్ భారత గర్వాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లిన నెల: ప్రధాని మోదీ

- ఆధ్యాత్మిక - సాంస్కృతిక చైతన్యానికి నాంది పలికిన వేడుకలు
- రక్షణ, అంతరిక్ష, సాంకేతిక రంగాల్లో దేశ శక్తిని చూపిన విజయాలు
- వ్యవసాయ ఉత్పత్తిలో నూతన రికార్డుతో రైతుల కృషికి ప్రశంసలు




**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, న్యూ ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ "నవంబర్ నెల దేశానికి అసాధారణ గర్వాన్నిచ్చిన నెల" అని పేర్కొన్నారు. మాన్ కీ బాత్ ద్వారా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, అయోధ్యలో నిర్వహించిన ధర్మ ధ్వజారోహణ ఉత్సవం, భగవాన్ బిర్సా ముండా జన్మ

2

## ముఖ్యమంత్రి పర్యటన పై కవిత విమర్శలు

- ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం జరుగుతోందా?
- గ్రామాల ఎన్నికల్లో పట్టణాల్లో శంకుస్థాపనపై ప్రశ్నలు
- ముఖ్యమంత్రి పర్యటనను నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి




**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వం ఎన్నికల నియమాలను పక్కన పెట్టి ప్రభుత్వ సొమ్ముతో రాజకీయ ప్రచారం చేస్తున్నదని ఆరోపించారు. గ్రామాల్లో ఎన్నికలు

2

## సిరిసిల్లలో కాంగ్రెస్ కొత్త పటిమకు శ్రీకారం



- మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో సంఘటిత కార్యక్రమాలు
- సంగీతం శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ
- అమరవీరులకు నివాళులు - భారీ ర్యాలీతో శక్తిప్రదర్శన

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు కొత్త ఊపు వచ్చేసింది. జిల్లాలో నిర్వహించిన కీలక కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా హాజరై నాయకులకు ధైర్యం, కార్యకర్తలకు ఉత్సాహం నింపారు. పార్టీ కొత్త జిల్లా అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భం పట్టణంలో వేడుకలా మారింది. ఉదయం బస్ స్టాండ్ వద్ద జరిగిన ప్రారంభ వేడుకలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలతో కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాలలు అర్పించి గౌరవ నివాళులు

2



## తుక్కుగూడలో బీజేపీ రాష్ట్ర స్థాయి కార్యశాల

- కిషన్ రెడ్డి పాల్గొన్న కార్యాచరణ సమావేశం
- పార్టీ బలోపేతానికి జాతీయ నేతల మార్గదర్శనం
- బూత్ స్థాయి కార్యక్రమాల విస్తరణపై ప్రధాన చర్చ



2

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, తుక్కుగూడ:** తెలంగాణలో పార్టీ కార్యకలాపాలను పటిష్టం చేయడానికి భారతీయ జనతా పార్టీ నిర్వహించిన 'ప్రదేశ్ సంఘటనాత్మక కార్యశాల' తుక్కుగూడలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి కీలక నేతల సమక్షంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించబడింది. ప్రారంభ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నల్లా రాంచందర్ రావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీని గ్రామ,

## దిత్వా తుఫాను.. ప్రభుత్వ అత్యవసర సమీక్ష

- ఐదు జిల్లాల కలెక్టర్లకు అలర్ట్ ఆదేశాలు

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, అమరావతి:** దిత్వా తుఫాను ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రి అనిత వంగళపూడి సచివాలయంలోని ఆర్టీజీఎస్ స్టేట్ సెంటర్ నుండి నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను పురోగతి, వర్షపాతం అంచనాలు, ప్రమాద ప్రాంతాల పరిస్థితిని ఆమె విపులంగా సమీక్షించారు. సమీక్ష సమావేశంలో ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటమనేని భాస్కర్, సీఈఓ ప్రఖర్ జైన్



తదితర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. కలెక్టర్ల నుంచి ఫీల్డ్ స్థాయి వివరాలను స్వీకరించిన మంత్రి అనిత వంగళపూడి, తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అంశాలపై

2

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# ముఖ్యమంత్రి పర్యటన పై కవిత విమర్శలు

మొదటి పేజీ తరువాత

జరుగుతుంటే, పట్టణాలు జిల్లా కేంద్రాల్లో ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. గ్రామస్థులను ప్రభుత్వ వాహనాలతో పట్టణాలకు తరలించి సభలకు సమీకరించడం ఎన్నికల కోడ్‌ను స్పష్టంగా ఉల్లంఘించడమేనని కవిత ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాధనంతో ఎన్నికల ప్రభావాన్ని పెంచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు. ఎన్నికలు గ్రామాల్లో జరుగుతుంటే, పట్టణ కేంద్రాల్లో శంకుస్థాపనలు పెట్టడం వెనుక ఉద్దేశ్యం ప్రజలను పెద్ద ఎత్తున రప్పించి రాజకీయ సందేశం ఇవ్వడమేనని కవిత ఆరోపించారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న పర్యటనల్లో ప్రభుత్వ వనరులను వినియోగించడం న్యాయసంగతం కాదని, సర్పంచ్ ఎన్నికల మధ్యలో ఇలాంటి కార్యక్రమాలు జరుగడం ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపుతుందని ఆమె వివరించారు. ప్రభుత్వ విధానాలు ప్రజల డబ్బుతో ప్రజలను ఆకర్షించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణం జోక్యం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను నిలిపివేయాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల సమయంలో ప్రజాధనంతో నిర్వహించే సభలు, ర్యాలీలు, భారీ శంకుస్థాపనలు అనుమతించరాదని ఆమె గుర్తు చేశారు. గ్రామాల నుండి ప్రజలను తరలించి పట్టణాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఎన్నికలపై ప్రభావం చూపే చర్యగా పరిగణించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలంటే ప్రభుత్వం కూడా అదే బాధ్యతతో వ్యవహరించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ఎన్నికల నియమాలను పాటించాలనే భావనతో మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన కర్తవ్యంతో కూడిన నిర్ణయాలు తీసుకోవాలని కవిత స్పష్టంచేశారు. అభివృద్ధి కార్యక్రమాలు అవసరమే అయినా, ఎన్నికల సమయాల్లో వాటిని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించడం ప్రజలకు తప్పుదోవ చూపడమేనని ఆమె అన్నారు. ఇదే విషయంపై విస్తృతంగా ఫిర్యాదులు వస్తుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం దీనిపై స్పందించాలని నేతలు కూడా కోరుతున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలు కొనసాగుతాయా? లేక ఎన్నికల సంఘంకొత్త మార్గదర్శకాలు జారీ చేస్తుందా? అన్నదానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# నవంబర్ భారత గర్వాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లిన నెల: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాత

శతాబ్ది వేడుకలు, వందే మాతరం 150 ఏళ్ల సంబరాలు దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కొత్త తరాలకు మరింత చేరవేశాయని అభిప్రాయపడ్డారు. "ఈ నెలలో భారత ఆత్మ, భారత సంప్రదాయం, భారత గర్వం అన్నీ ఒకే దారిలో నడిచాయి" అని మోదీ అన్నారు. రాష్ట్ర రక్షణ సామర్థ్యాలలో భారత్ సాధించిన పురోగతి నవంబర్ నెలలో స్పష్టంగా కనిపించిందని ప్రధాని గుర్తుచేశారు. ప్రపంచ స్థాయి దోరణి - పరిరక్షణ కేంద్రంగా భారత్ ఎదుగుతున్నట్టు పేర్కొంటూ, సముద్ర రక్షణలో కొత్త అధ్యాయం రాసిన ఐఎన్ఎస్ మహే ప్రవేశపెట్టడంపై గర్వం వ్యక్తం చేశారు. దేశ రక్షణలో స్వయంసంపూర్ణతను బలోపేతం చేయడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, "స్వదేశీ శక్తితో నిర్మించిన ప్రతి యంత్రం, ప్రతి నౌక దేశ భవిష్యత్తు వైపు శక్తివంతమైన అడుగు" అని మోదీ స్పష్టం చేశారు. అంతరిక్ష రంగంలో భారత యువత చూపుతున్న ప్రతిభను ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. స్వదేశీ రాకెట్ సాంకేతికతను అభివృద్ధి చేస్తున్న స్కైరూట్ ఏరోస్పేస్ "అనంత కేంద్రం" ప్రారంభోత్సవాన్ని ఆయన అత్యంత ముఖ్య ఘట్టంగా అభివర్ణించారు. భారత శాస్త్రవేత్తలు, యువ ఇంజినీర్లు, పరిశోధకుల ధైర్యం అంతరిక్షంలో భారత్‌ను అత్యున్నత స్థానంలో నిలబెడుతుందని మోదీ గారు తెలిపారు. "భారత అంతరిక్ష కలలను సాధించే యువతే దేశానికి కొత్త శక్తి" అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కూడా దేశం చరిత్రాత్మక రికార్డు నమోదు చేసిందని ప్రధాని తెలిపారు. ఆహార ఉత్పత్తిలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహించిందని ఆయన రైతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "రైతు చెమటే దేశ ఆహార భద్రతకు పునాది" అని ప్రశంసిస్తూ, వారి కృషి వల్లే భారత్ ప్రపంచంలో అత్యంత బలమైన ఆహార ఉత్పత్తి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. నవంబర్ నెలలో భారత సంస్కృతి, రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలలో నమోదైన ఘట్టాలు దేశాన్ని మరింత ముందుకు నడిపే శక్తిగా నిలుస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

# సిరిసిల్లలో కాంగ్రెస్ కొత్త పటిమకు శ్రీకారం

మొదటి పేజీ తరువాత

అర్పించారు. అనంతరం బస్ స్టేషన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించబడింది. పొన్నం ప్రభాకర్ వెంట నడుస్తూ కార్యకర్తలు నినాదాలతో ఉత్సాహపూరిత వాతావరణాన్ని సృష్టించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యక్రమంలో సంగీతం శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా పర్యవేక్షించారు. కొత్త అధ్యక్షుడిని సత్కరించి, జిల్లా వ్యాప్తంగా పార్టీ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సీనియర్ నేత వి.హెచ్, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప తదితర నేతలు పాల్గొన్నారు. కొత్త నేతృత్వం, మంత్రిత్వ సహకారం, కార్యకర్తల ఉత్సాహం మూడింటి కలయికతో కాంగ్రెస్ మరోసారి సిరిసిల్లలో పటిష్ఠ అడ్డాగా నిలుస్తుందనే సంకేతాలు ఈ కార్యక్రమం వెలువరించింది.

# తుక్కుగూడలో బీజేపీ రాష్ట్ర స్థాయి కార్యశాల

మొదటి పేజీ తరువాత

బూత్ స్థాయిల వరకు విస్తరించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అదే సమయంలో పార్టీ ఆదర్శాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యశాలలో జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) బి.ఎల్. సంతోష్, తెలంగాణ ఇన్‌ఛార్జ్ అండ్ జాతీయ జాయింట్ ప్రధాన కార్యదర్శి శివప్రకాశ్ తదితరులు పార్టీ బలోపేతంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. తెలంగాణలో బీజేపీ వ్యూహాత్మకంగా మరింత శక్తివంతం కావాలంటే బూత్ స్థాయిలో నిర్వహణ, కార్యకర్తల శిక్షణ, ఓటర్ల చేరువ ముఖ్యమని వారు సూచించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సిన కీలక చర్యలపై విపులంగా చర్చించారు. జాతీయ నాయకులు అభయ్ పటిల్, జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ సమ్బిత్ పత్ర, మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ తదితర సీనియర్ నేతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీలో అంతర్ వ్యవస్థను బలోపేతం చేయడం, రాష్ట్ర స్థాయిలో నాయకత్వాన్ని బలపరచడం, కార్యకర్తలను మరింత చురుకుగా మార్చడం వంటి అంశాలు ఈ కార్యశాల యొక్క కేంద్రబిందువుగా నిలిచాయి. మొత్తం మీద బీజేపీ తెలంగాణలో తన పునర్వ్యవస్థీకరణ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్టు ఈ సమావేశం స్పష్టంచేసింది.

# దిత్వా తుఫాను.. ప్రభుత్వ అత్యవసర సమీక్ష

మొదటి పేజీ తరువాత

స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ముఖ్యంగా తక్కువ ఎత్తున్న ప్రాంతాలు, వాగులు, చెరువులు, రోడ్ల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. ఈ రోజు మరియు రేపు అధికారులు మరింత అలర్ట్‌గా ఉండాలని ఆమె ఖచ్చితంగా తెలిపారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం, గ్రామస్థాయి వరకు సమాచారాన్ని వేగంగా చేరవేయడం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రమాద అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకుంటే భారీ నష్టాలను నివారించవచ్చని మంత్రి పేర్కొన్నారు. ప్రమాద స్పాట్‌ల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ప్రాంతానికి ప్రత్యేక అధికారులను నియమించాలని ఆమె సూచించారు. అత్యవసర సేవలు విద్యుత్, తాగునీరు, వైద్యం, రవాణా పూర్తి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావం తగ్గే వరకూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్లను ఆదేశించారు. మొత్తం మీద తుఫాను ప్రభావాన్ని తగ్గించడంలో ప్రభుత్వ చర్యలు వేగవంతం చేసినట్లు ఈ సమీక్ష స్పష్టంచేసింది.

అను దినం - జనం వాయిస్
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# సంఘంపై ఆరోపణలను ఖండిస్తున్నాం

**తెలంగాణ రాష్ట్ర నేషనల్ మజూర్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ ఎల్. రామకృష్ణారావు**




**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, ఖమ్మం:** తమ యూనియన్ పై తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నామని తెలంగాణ నేషనల్ మజూర్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ ఎల్. రామకృష్ణారావు పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22వ తేదీన కార్యాలయం ముందర యూనియన్ కు సంబంధంలేని వ్యక్తులు ధర్నా నిర్వహించి ఆధారాలు లేని ఆరోపణలు చేసిన విషయాన్ని ఖండిస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజురు పేరు మీద ధర్నా చేస్తూ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. యూనియన్ సంబంధం లేనివారు, ఏనాడూ జెండా మోయని వారు ధర్నాలో మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. దీనిలో భాగంగా పాండురంగారావు, చక్రధర్, బి వి రావు, భద్రం మాట్లాడిన మాటలు వందకి వంద శాతం అవాస్తవాలన్నారు. ఈ నలుగురు వ్యక్తులు మా యూనియన్ పై ఆరోపణ చేయడం తగదు అన్నారు. న్యాయ వ్యవస్థలోని అంశాన్ని మాట్లాడటం అనేది న్యాయ పరిధిని దాటినట్లు ఉంటుందన్నారు. యూనియన్ కి సంబంధంలేని వ్యక్తులు మాట్లాడటం తగదు అన్నారు. తెలంగాణ యూనియన్ వారి విషయానికి సంబంధించి ఆంధ్ర యూనియన్ పేరుతో మాట్లాడటమనేది సహించే విషయం కాదన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటుగా ఫిర్యాదు, పరువు నష్టం దావా కూడా వేయడం జరుగుతుందన్నారు. మాకు జెండాపై మమకారం ఉందని, ఎన్నో సంవత్సరాలుగా సంఘానికి సేవలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రెస్ మీట్ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ ఆర్ టి రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కే వినాయక రావు, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఆధునీకరణ పనుల పరిశీలన

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, ఖమ్మం:** గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో యువ నాయకుడు తుమ్మల యుగంధర్ పర్యవేక్షణలో 46వ డివిజన్ లో తొమ్మిది లక్షల రూపాయలతో చేపట్టిన విద్యుత్ ఆధునికరణ పనులు శరవేగంగా జరుగుతున్నవి. గత 15 రోజులుగా జరుగుతున్న పనులను విద్యుత్ అధికారులు డివిజన్ ప్రజలు పెద్దలతో కలిసి దగ్గరుండి పర్యవేక్షిస్తున్న డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ డివిజన్ ప్రజల కోరిక మేరకు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఇండ్ల మీద నుండి ఎలాంటి విద్యుత్ వైర్లు పోకుండా, రోడ్లకు అడ్డంగా లేకుండా అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో అధికారుల సంరక్షణలో విద్యుత్ స్తంభాలను అమర్చడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఎంతోమంది నాయకులు వచ్చారు కానీ ఇలా ప్రజా అవసరాలు ప్రజాభిషాలను గౌరవించి పనులు చేయించే ఏకైక నాయకుడు తుమ్మల యుగంధర్ మాత్రమేనని డివిజన్ ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం



**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, ఖమ్మం:** నగరంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పెవిలియన్ గ్రౌండ్ నందు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో నడక సాధకులకు ఉచిత బిపి, షుగర్ మరియు కంటి పరీక్షలను నిర్వహించి ఆరోగ్య అవగాహన కలిగించిన డాక్టర్లు లయన్స్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామనాధం, రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి మనిషి ఏదోక అనారోగ్య సమస్యతో ముఖ్యంగా బిపి, షుగర్ లాంటి సమస్యలుతో సతమతమవుతున్నారని అనారోగ్య సమస్యల పరిష్కారానికి ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం నడక మరియు యోగా వంటి ఆసనాలు వేయడం సంపూర్ణ ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నిరంతరం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదోక కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందని ఆదివారం ఉదయం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమంలో నడక సాధకులు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ దుర్గ నాగేశ్వరావు, డాక్టర్ ఏ.రాంబాబు, గోవర్ధన్ విశ్వేశ్వరరావు లతో పాటు పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకుల కమిటీ సభ్యులు విజయ్, దామోదర్ రెడ్డి, వెంకట్ బాబు, షఫీ, నరసింహారావు, మంద వెంకటేశ్వర్లు, మురళీ, రమా శేఖరం, సబిత, సావిత్రి, కళావతి, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మున్నేరు ఈత మిత్రుల గెట్ టూ గెధర్

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, ఖమ్మం:** ఆదివారం బృందావనం గార్డెన్స్ ఫంక్షన్ హాల్ మున్నేరు ఈత మిత్రుల గెట్ టూ గెధర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి మాట్లాడుతూ మున్నేరులో రెగ్యులర్ గా ఈతకొట్టే మిత్రులు రెండు వందల మంది కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఒకేచోట చేరి ఆటా, పాటలతో సరదాగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపినట్లు తెలిపారు. ఎనభై ఏళ్ల పెద్దలతో పాటు, ఇరవై ఏళ్ల యువకులు ఎముకలు కొరికే చలిలో కూడా రెగ్యులర్ గా మున్నేరు లో ఈతకొడుతూ శారీరకంగా ఆరోగ్యంగా ఉంటున్నారని,రోజువారీ మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు ఆదివారం ఈ గెట్ టూ గెధర్ కార్యక్రమం నిర్వహించుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఏడాది వేసవిలో మున్నేరు లో పురుషులు, మహిళలకు, బాల, బాలికలకు తమ మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ తరపున ఫ్రీగా ఈత నేర్పిస్తూ నీటి ప్రమాదల నుండి రక్షణ పొందడానికి వారికి తగిన జాగ్రత్తలు చెపుతున్నామని తెలిపారు. మున్నేరు గురుదక్షిణ బండ దగ్గర కరకట్ట నిర్మిస్తున్న సందర్భంగా మున్నేరు ఈత మిత్రుల సౌకర్యార్థం ఇరువైపులా మెట్లు నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆద్యాంతం డాన్స్ లతో అలరించారు. ఏన్నార్ , సి.హెచ్.నర్సింహారావు డాన్స్ లు ఆకట్టుకున్నాయి. ఈ గెట్ టూ గెధర్ కార్యక్రమంలో మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి, సీనియర్ స్విమ్మర్లు ఎక్సైజ్ బుజ్జి, బోజేడ్ల ప్రభాకర్, కనకం జనార్ధన్, మందపల్లి లక్ష్మణ్, ఆర్గానిక్ రాంరెడ్డి, కళ్యాణం కృష్ణయ్య, గుజ్జర్లపుడి వెంకటేశ్వరరావు, బొక్కా రాంరెడ్డి, ఏపూరి దామోదర్, కొనకంచి భద్రం, రిటైర్డ్ డీ.పీ.ఆర్.వో. రమేష్, తూము శ్రీనివాస్ రావు, శోభన్, సూదగాని సురేందర్, ఆటోమొబైల్స్ జానీ, కొమరగిరి సుమన్, సుబ్రహ్మణ్యం శర్మ కమర్తపు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



## కాంగ్రెస్ పార్టీ అందించే పథకాలను ప్రజలు మెచ్చి పార్టీలో చేరుతున్నారు - ఎమ్మెల్యే జారె



**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట మండలం కావడిగుండ్ల, కంట్లం, గోపన్నగూడెం గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే కండువాలు కప్పి హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రజా సంక్షేమం సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రభావంతో ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నార న్నారు కొత్తగా చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పథకాలకు ఆకర్షితులైన వారికి తలుపులు ఎప్పుడూ తెరిచి ఉంటాయన్నారు. పార్టీలోకి ఎవరైనా రావచ్చన్నారు.

## ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భావసభలో మేమంతా మాకు ఎంత : జస్టిస్ ఈశ్వరయ్య

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, ఖమ్మం:** ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఖమ్మం జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావసభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్, జస్టిస్ ఈశ్వరయ్య, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా. విశారదన్ మహారాజ్, తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్ లు పాల్గొని మాట్లాడారు. మన ఓటు మనం వేసుకోవడం ద్వారా మన రాజ్యం తెచ్చుకోవచ్చని అన్నారు. అగ్రకుల ఆధిపత్యం వల్ల నక్సలిజం పుట్టిందని ఆరోపించారు. అందుకే మనకు రాజ్యాంగ ఫలాలు అందలేదని పేర్కొన్నారు. ఓసిల్లో పేదరికం 4 శాతం ఉంటే 10 శాతం రిజర్వేషన్ ఇచ్చారు. కావున చట్టసభలో మన వాళ్ళు ఉంటే మనకు న్యాయం జరిగిందని అన్నారు. భారత రాజ్యాంగం బీసీ ఎస్సీ ఎస్టీ ల బానిస సంఖ్యలను తెంచినది అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ద్వారా ఖమ్మం రాజకీయ స్వరూపాన్ని మారుస్తుందన్నారు. సామాజిక న్యాయం మన అందరి ఐక్యతతోనే సాధించుకోవచ్చు అన్నారు. బీసీ ఎస్సీ



ఎస్టీ ల రాజకీయ మిత్రులు ఎవరు కానీ వారు ఎవరు గుర్తించాలని అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ లు కలిసి ఉంటేనే రాజకీయంగా ఆర్థికంగా విద్య పరంగా ఎదగవచ్చు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బతికించాలి బలోపేతం చేయాలి. బీసీ ఉద్యోగులను ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలి. కాంట్రాక్ట్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి . రాజకీయ అధికారానికి ఐక్యత ఒకటే మార్గమని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ఉపాధ్యాయుల రాష్ట్ర బాధ్యులు సుంకర శ్రీనివాస్, సంగమేశ్వర్, బీసీ హక్కుల సాధన సమితి బాధ్యులు తాటి వెంకటేశ్వర్లు, సంపత్, బండి నాగేశ్వర రావు, శివన్, ముత్యాలరావు, రాంబాబు, బాంబ్ షేప్ అధ్యక్షురాలు విజయ కుమారి, మేకల సుగుణ రావు, ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు బానోతు బద్రునాయక్, బాంబ్ షేప్ ఖమ్మం నుండి సోమల నాయక్ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కన్వీనర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ 16 వ వర్ధంతి వేడుకలు

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, డోర్నకల్:** లంబాడీల ఐక్య వేదిక ఇంచార్జ్ బానోతు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యం లో మరిపెడ మండల కేంద్రం లో ఉన్న డోర్నకల్ నియోజక లంబాడీల ఐక్య వేదిక కార్యాలయం లో తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ అలియాస్ భూక్య మంగ్యా నాయక్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్య క్రమానికి లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ దీక్ష తీసుకున్న తరువాతి రోజు నా ఆంధ్రా పాలకులు దీక్ష భగ్నం చేసి ఖమ్మం కు తరలించడం జరిగింది. ప్రగతి శీల భావాలు కలిగిన యువ నాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు నిరుద్యోగం తెలంగాణ ను ఎంతగా పీడిస్తోంది అనే సమస్య ను గుర్తించి దాని కోసం తెలంగాణ రావాల్సిందే అని పట్టు పట్టిన



నాయకుడు భూక్య ప్రవీణ్ నాయక్ అని కొనియాడడం జరిగింది. దీక్ష భగ్నం అయిన విషయాన్ని తెలుసుకున్న ప్రవీణ్ నాయక్ ఎక్కడో తెలంగాణ రాదో అని నా చావు తో అయిన డ్రామా మేల్కొవాలి అని ఆత్మార్పణ చేసుకోవడము జరిగింది, అందులో భాగము గానే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9 న తెలంగాణ ను ప్రకటించడం జరిగింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు వెంకన్న జినక, లంబాడీల ఐక్య వేదిక మండల ఇన్చార్జి దేవేందర్ నాయక్, గూగులోతు మండల కార్య దర్శి బోడ ప్రభాకర్ నాయక్, మండల జాయింట్ సెక్రెటరీ ధరావత్ రాజేష్ నాయక్, లంబాడీల ఐక్య వేదిక ఆర్గనైజింగ్ సెక్రెటరీ బానోతు బాలాజీ నాయక్, యువ నాయకులు గూగులోత్ ప్రవీణ్ నాయక్, బానోతు లక్ష్మణ్ నాయాక్, భావ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు కి ఘన సన్మానం



**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, దుబాయ్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు గారు దుబాయ్ పర్యటనలో భాగంగా మొదటిసారిగా యు ఏ ఇ కి వచ్చిన సందర్భంగా, దుబాయ్‌లోని తెలుగు ఎన్ ఆర్ ఐ వారు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాసుదేవ రావు కి ఘనంగా సన్మానం చేసిన ఎన్ ఆర్ ఐ తెలుగువారు వారి అభిమానాన్ని, గౌరవాన్ని వ్యక్తం చేశారు. దేశభక్తి, దైవభక్తితో కూడిన ప్రజాసేవకుడిగా, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా సామాజిక సేవలో విశేషమైన పాత్ర పోషిస్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు గారికి ఈ సత్కారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంలో మాట్లాడిన వాసుదేవరావు, "నన్ను ఇంతటి ఘనతతో సన్మానించిన ప్రతి తెలుగువారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అపూర్వ స్వాగతం నా జీవితాంతం గుర్తుండిపోతుంది. ప్రజాసేవ కోసం, భారత మాత సేవ కోసం నేను మరింత శక్తి, నిబద్ధతతో పనిచేయడానికి మీ అందరి ఆశీస్సులు నాకు మహోన్నతమైన ప్రేరణ" అని అన్నారు. ఎన్ ఆర్ ఐ వారిలో కనిపించిన ఆత్మీయత, దేశభక్తి, ఐక్యత ప్రతి తెలుగువారికి గర్వకారణమని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు ప్రాంత అభివృద్ధికి



ఎన్ ఆర్ ఐ ల సేవలు చాలా అవసరం మీరు సాధ్యమైనంతవరకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగు ఎన్ ఆర్ ఐస్ పాల్గొని విజయవంతం చేశారు.

అను దినం - జనం వాయిస్
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# సరిహద్దు భద్రతా దళ స్థాపన దినోత్సవం



- సరిహద్దులపై అప్రమత్తతకు ప్రతీకగా నిలిచిన దళం
- 1965లో ఆవిర్భవించి శక్తివంతమైన రక్షణ గోడగా మారిన సైనిక బలం
- జవాన్ల త్యాగంతో నిలిచిన రక్షణ గాథ దేశ ప్రజలకు గర్వకారణం

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, డెస్క్:** సరిహద్దులు దేశ భూభాగాన్ని నిర్వచించే రేఖలు మాత్రమే కాదుబీ దేశ ప్రజల భద్రతకు నిలువెత్తు ప్రతీకలు. ఆ రేఖలను అప్రమత్తంగా కాపాడటానికి సరిహద్దు భద్రతా దళం స్థాపన చేసిన రోజు భారత రక్షణ చరిత్రలో ఒక కీలక మలుపు. 1965 యుద్ధం అనంతరం దేశం ఎదుర్కొన్న పరిస్థితులు సరిహద్దులపై మరింత బలమైన, క్రమశిక్షణ గల దళం అవసరాన్ని స్పష్టంగా చాటాయి. ఆ సమయాన సరిహద్దులను చూసే బాధ్యత అనేక విభాగాల్లో విభజించబడి ఉండేదిబీ కానీ శత్రు చొరబాట్లు, అక్రమ రవాణా, సశస్త్ర దాడులు వంటి ప్రమాదాలు పెరుగుతుండటంతో దేశం ఒకే ఆధార సంస్థ అవసరం గుర్తించారు. అలా ఏర్పడిన ఈ దళం తొలి నాళ్ల నుండి దేశ రక్షణలో అపార నిబద్ధతను ప్రదర్శిస్తూ వచ్చింది. మంచుతో కప్పబడిన పర్వతాల నుంచి ఎడారి వేడి వరకు, వర్షంతో నిండిన అరణ్యాల నుంచి నదీతీరాల దాకా ఏ పరిస్థితులే వచ్చినా ఈ దళం తన కర్తవ్యాన్ని ఎన్నడూ వెనుకడుగు వేయలేదు. సరిహద్దు భద్రతా దళం విధులు కేవలం శత్రు దాడులను అడ్డుకోవడమే కాదుబీ దేశ శాంతి భద్రతను కాపాడటానికి ప్రాణాంతకమైన అనేక అక్రమ కార్యకలాపాలను కూడా అరికట్టడమే ప్రధాన లక్ష్యం. మత్తు ద్రవ్యాల రవాణా, ఆయుధాల ప్రవాహం, మానవ అక్రమ రవాణా, దేశ విభేదాలను రెచ్చగొట్టే కుట్రలు - ఇవన్నీ సరిహద్దుల వద్దే పుట్టుకొచ్చే సమస్యలు. వీటిని అడ్డుకోవడంలో ఈ దళం పాత్రను ఏ మాటకాయినా తగ్గించి చెప్పలేం. జవాన్లు ఎదుర్కొనే వాతావరణం ఎంత కఠినమైనదైనా, రాత్రింబవళ్లు గస్తీ చేస్తూ ప్రజలు ప్రశాంతంగా నిద్రించేలా సంరక్షిస్తారు. కుటుంబాలకు దూరంగా, పండుగలపై, పుట్టినరోజులపై, మంచు తుఫానులలో, ఎడారి వేడిలో ఎటువంటి పరిస్థితులైనా తమ బాధ్యతను తొలి స్థానంలో ఉంచే వీరుల ధైర్యమే దేశాన్ని నిలబెట్టే అసలైన శక్తి. కాలం మారుతోందిబీ ప్రమాదాల స్వభావం కూడా మారుతోంది. ఈ మార్పులతోపాటు సరిహద్దు భద్రతా దళం కూడా తన వ్యూహాలు, పరికరాలు, శిక్షణా విధానాలు, పర్యవేక్షణ పద్ధతులను నూతనీకరిస్తూ ముందుకు సాగుతోంది. ఆధునిక సాంకేతిక పరికరాలు, రాత్రిలోనూ స్పష్టంగా గమనించే పరిక్షణ వ్యవస్థలు, భూభాగం దూరం అంచనా పద్ధతులు, వేగవంతమైన స్పందన దళాలు ఈ మొత్తం శక్తి సరిహద్దులను అడ్డుకోవడానికి అజేయ బలం అందిస్తోంది. భూభాగం ఎలా





ఉన్నా, వాతావరణం ఎంత కఠినమైనదైనాఈ దళం ఎక్కడైనా నిలబడగలదు. ప్రజలను రక్షించాలనే సంకల్పం వల్లే జవాన్ల అడుగులు ఎప్పటికీ వెనక్కి పోవు. ఈ దళం బలమంతా క్రమశిక్షణ, దేశభక్తి, అప్రమత్తత, ఆత్మవిశ్వాసం అనే నాలుగు మూల స్తంభాలపై నిలబడి ఉంది. సరిహద్దు భద్రతా దళ స్థాపన దినోత్సవం వచ్చినప్పుడు దేశం ఒక గొప్ప విషయాన్ని గుర్తించాలి - జవాన్ల త్యాగమే దేశ ప్రజల భద్రతకు ఆధారం. వారి సేవల్లో ఒక నిమిషం కూడా తేలికగా తీసుకునే అవకాశం లేదు. దేశ సరిహద్దుల్లో గాలి వీచినా, దానికి వెనుక ఒక జవాన్ చూపు ఉంటుంది. ప్రజలు ప్రశాంతంగా నిద్రపోవడానికి కారణం - ఆఅచంచలమైన చూపే. ఇళ్లలో కుటుంబాలతో నవ్వుల్ని పంచుకోవాల్సిన సమయాల్లో, జవాన్లు మంచు మధ్య, మబ్బుల మధ్య, ఎడారి వేడిలో సేవ చేస్తూ ఉంటారు. వారి త్యాగమే దేశాన్ని నిలబెట్టే జీవన శక్తి. ఈ రోజు వారిని స్మరించడం, వారి సేవలకు తలవంచడం ప్రతి భారతీయుని బాధ్యత. దేశం ఉన్నంత కాలం ఈ దళం సేవలు చరిత్రలో బంగారు అక్షరాలతో కొనసాగుతూనే ఉంటాయి.



# అఖండ 2 సెన్సార్ పూర్తయ్యింది

## - డిసెంబరు 5న భారీ విడుదల




**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, హైదరాబాద్:** నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చలనచిత్రం అఖండ 2 పై అభిమానుల్లో అపారమైన ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ మండలి ఈ సినిమాకు యుఏ ప్రతిపత్తిని జారీ చేసింది. బాలయ్య సొంత శైలికి తగ్గట్టుగా రూపొందిన ఘర్షణ దృశ్యాలు, మాస్ భావోద్వేగాలు, శక్తివంతమైన సంభాషణలు ఈ నిర్ణయానికి కారణమయ్యాయని తెలుస్తోంది. తొలి భాగం సాధించిన విశేష విజయానంతరం రెండో భాగంపై అంచనాలు మరింత పెరిగాయి. ఈసారి బాలకృష్ణ ద్విపాత్రాభినయం ప్రేక్షకులను మరింత ఉత్సాహపరచనుంది. పూజా పాత్రలు, ఆలయ వాతావరణం, ఆధ్యాత్మిక మౌలికతుఈ అంశాలతో కలిపి బోయపాటి శ్రీను ఈ చిత్రాన్ని మరింత శక్తిమంతంగా తీర్చిదిద్దినట్లు సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. బాలయ్య శైలిలోని ధైర్యం, దూకుడు, వేగం ఈ చిత్రాన్ని సరికొత్త స్థాయికి తీసుకెళ్లబోతున్నాయని అభిమానులు అంటున్నారు. పరిశ్రమలో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా డిసెంబరు 5న భారీగా విడుదల కానుంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ప్రదర్శనలు, ఉదయం షోలకు భారీ డిమాండ్ ఉండనుందని అంచనా. సంగీతం, నేపథ్య స్వరాలు, యాక్షన్ బ్లాక్స్ సహజమైన తెలుగు మాట, పౌరాణిక శైలి, బోయపాటి ప్రత్యేక టచ్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేయనున్నాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. అఖండ మొదటి భాగం మాదిరిగానే, ఈ చిత్రంలో కూడా న్యాయం కోసం నిలబడే శక్తిమంతమైన పాత్రలో బాలయ్య కనిపించనున్నాడు. ఆధ్యాత్మికత, ధర్మసంకల్పం, శౌర్యం ఈ మూడు స్తంభాల మీద కథ నడవనుందని సమాచారం. ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మాస్ సంభవానికి రంగం సిద్ధమైపోయింది.

# రష్మిక 'ది గర్ల్ ఫ్రెండ్' త్వరలో ఇంటివద్దే వీక్షణం

**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, హైదరాబాద్:** సినిమా ప్రదర్శనలో భారీ విజయాన్ని నమోదు చేసిన రష్మిక ప్రధాన పాత్రలో రూపొందిన భావోద్వేగ యాక్షన్ కథనం 'ద గర్ల్ ఫ్రెండ్' ఇప్పుడు ఇంటివద్దే చూడదగ్గ అవకాశంగా మారింది. థియేటర్లలో ప్రేక్షకుల హృదయాలను కదిలించిన ఈ చిత్రం త్వరలోనే డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా అందుబాటులోకి రానుంది. ఈ చిత్రంలో ఒక యువతి జీవితంలో చోటుచేసుకునే ప్రేమ, అనుమానం, స్వేచ్ఛ కోసం చేసే పోరాటం ఎంత తీవ్రంగా ఉంటుందో చూపించే తీరు ప్రేక్షకులను లోలోపల ఆలోచింపజేసింది. నగర జీవనం, చదువుల మధ్య నడిచే యువజన భావోద్వేగాలను మమేకం చేసే ఈ కథ అందరినీ ఆకట్టుకుంది. విద్యాభ్యాసం కోసం నగరానికి వచ్చిన యువతి ఎదుర్కొన్న మానసిక ఒత్తిళ్లు, సంబంధాల స్వరూపం, స్వాతంత్ర్యం కోసం చేసే ప్రయత్నాలు చాలా ప్రాముఖ్యంగా చూపించారు. అకస్మాత్తుగా తానే ఇష్టపడిన వ్యక్తి స్వభావంలో మార్పులు గమనించిన ఆమె ఆలోచనా ధోరణి ఎలా మారింది, తన జీవితంపై తాను తీసుకున్న నిర్ణయం ఏవిదంగా ముందుకు నడిపిందన్న అంశాలపై కథ సాగుతుంది. ప్రేమలో ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ ఎంత ముఖ్యమో ఈ చిత్రం ద్వారా రచయిత - దర్శకుడు చూపారు. త్వరలోనే ప్రేక్షకులు ఇంటికే ఈ అనుభూతిని చేరదీసుకునే అవకాశం పొందనున్నారు.




# ఇండియాలో బాగా అమ్ముడవుతున్న తక్కువ ధర బైకులు ఇవే..




**విశ్వసేన వాయిస్, నవంబర్ 30, హైదరాబాద్:** దేశంలో ఇటీవల వాహనాలపై పన్నులు తగ్గించడంతో బైక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఎక్కువ సావింగ్స్ ఇచ్చే బైక్‌లను కొనాలనే ఆసక్తి ప్రజల్లో పెరిగింది. ముఖ్యంగా ఎనభై వేల రూపాయలలోపు వచ్చే వంద సీసీ శ్రేణి బైక్‌లు పెద్దగా ఆదరణ పొందుతున్నాయి. తక్కువ ధరతో పాటు మంచి మైలేజ్ వచ్చే ఈ విభాగంలో ఐదు బైక్‌లు దేశవ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడవుతున్నాయి. వంద సీసీ శ్రేణిలో హీరో కంపెనీకి చెందిన స్ప్లెండర్ ప్లస్ దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన మోడల్‌గా కొనసాగుతోంది. కంపెనీ ప్రత్యేకంగా అందించిన ఇంధన పొదుపు సాంకేతికతతో ఈ వాహనం నగర ప్రయాణాల్లో ఎక్కువగా అనుకూలంగా మారింది. ఇదే కంపెనీకి చెందిన హెచ్‌ఎఫ్ డీలక్స్ కూడా తక్కువ ధర, ఎక్కువ దూరం ప్రయాణించే లక్షణాలతో కొనుగోలు దారులను ఆకట్టుకుంటోంది. హోండా షైన్ వంద మోడల్ సరళమైన నిర్మాణం, మన్నికైన ఇంజిన్‌తో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మంచి డిమాండ్ సాధించింది. దీర్ఘ దూరాలకు వినియోగించే వాహనాల్లో బజాజ్ ప్లాటినా వంద బలమైన నిలువు సస్పెన్షన్, ఎక్కువ మైలేజ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. హీరో ప్యాషన్ ప్లస్ మాత్రం యువతను లక్ష్యంగా చేసుకొని ఆకర్షణీయమైన రూపకల్పన, ఫీచర్లు, మంచి సౌకర్యాలు కలిగిన బైక్‌గా నిలుస్తోంది. ఈ ఐదు బైక్‌లు తక్కువ నిర్వహణ ఖర్చులు, మన్నికైన ఇంజిన్‌లు మరియు ఇంధన సామర్థ్యంతో మధ్యతరగతి ప్రజల మొదటి ఎంపికగా మారి, అమ్మకాల పట్టికలో అగ్రస్థానాల్లో నిలుస్తున్నాయి.